
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శనివారం
22 ఫిబ్రవరి 2025
పేజీలు : 8



# అక్రమణ చెరలో దేవాలయ భూములు

- కోట్లు విలువ చేసే భూములకు పట్టాలు
- కదలని దేవాదాయ శాఖ అధికారులు



**నల్లగొండ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** జిల్లాలో అనేక దేవాలయ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కౌలుకు తీసుకున్న వారు కూడా చెల్లించడంలేదు. అలాగే అధికారులు కూడా గట్టిగా చర్యలు తీసుకోవడం లేదు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా దేవాలయ భూములపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంత జరుగుతన్నా దేవాదాయ శాఖ అధికారుల దృష్టి పెట్టడం లేదు. సర్వే నంబర్లు మార్చి రైతుబంధు సహా అనేక పథకాలు పొందారు. దేవాదాయ భూముల పక్కనే ఉన్న సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతుబంధు పథకం కూడా పొందారు. భూములను స్వాధీనంచేస్తే ఆయా దేవాలయాల్లో దూప, దీప నైవేద్యాలతో పాటు మహోత్సవాలను నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని పూజారులు ఆశపడుతున్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల లక్ష్మీనర్సింహ్మ స్వామి దేవాలయం పరిధిలో 654 ఎకరాల భూమి ఉంది. ముందుగా కౌలుకు చేశారు. ఆ తర్వాత కౌలు చెల్లించడం మానేశారు. ఏకంగా పక్కా భూముల సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దేవాలయం మొత్తం శిథిలావస్థకు చేరింది. అక్కడ దేవాలయ భూములను పరిరక్షించే వారు కరువయ్యారు. అర్వపల్లి మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయం పరిధిలో 750 ఎకరాల భూమి ఉండగా 650 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారు. సంవత్సరానికి రూ.500 మాత్రమే చెల్లించి కౌలు చేస్తున్నారు. మరో 100 ఎకరాలు అక్రమణకు గురయ్యాయి. ఎంతోమంది ఇళ్లు కట్టుకొని నివాసముం టున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా మారిపోయాయి. మోతె మండలం ఉంద్రుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం కింద 100కు పైగా ఎకరాలు ఉండేది. కౌలుకు తీసుకున్న వారు ఏకంగా ఆక్రమించుకున్నారు.

మిగతా2లో

## మీడియాపై అనుచిత వ్యాఖ్యలు
# మానుకోవాలి

- ✧ ఎవరి మెప్పుకోసం, ఎవరు కింద చెంచా గిరిలుగా పత్రికలు చేయవు..
- ✧ జర్నలిజం విలువలు తెలియని వారు పత్రికల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది..
- ✧ తక్షణమే రామగుండం ఎమ్మెల్యే అనుచరులు మీడియా పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి
- ✧ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్..



**కోదాడ, జనంసాక్షి:** ఆధారాలతో వార్తలు రాస్తే జీర్ణించుకోలేక మీడియాపై కావాలని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, పత్రికలను కించపరిచే విధంగా మాట్లాడడం రామగుండం ఎమ్మెల్యే అనుచరులకు తగదని తక్షణమే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలో మాట్లాడుతూ.... ప్రజా సమస్య ఉంటేనే పక్క ఆధారాలతో పత్రికలు వార్తలు రాస్తా యన్నారు. అక్రమాల పైన రాసేవి ఇన్వెస్టిగేషన్ స్టోరీలని, ఇవి వారి సోర్సును బట్టి పత్రికల రాస్తాయని తెలిపారు. ప్రెస్ మీట్ లాగా అందరూ కలిసి ఒక దగ్గర కూర్చొని రాయరని, పక్క సమాచారం ఉంటేనే పూర్తి ఆధారాలతో వార్తల ప్రచురిస్తారని గుర్తు చేశారు. రాజకీయంగా పరంగా ఏమైనా ఉంటే మీరు మీరు చూసుకోవాలి కాని, పరిధి దాటి మీడియాపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. తక్షణమే మీడియాపై చేసిన వ్యాఖ్య లను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మీడియా పవర్ ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.



# అంగరంగ వైభవంగా
## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

**పి.ఏ.పల్లి/గుడిపల్లి,ఫిబ్రవరి 21 (జనంసాక్షి)** గుడిపల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో అంగరంగ వైభోగంగా నిర్వహించిన పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొని స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గ ప్రజలంతా సుఖశాంతులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని

మిగతా2లో

## గాలి దుమారం.. చిరుజల్లులు
# మిర్చి రైతుల ఆందోళన



**చంద్రుగొండ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** చంద్రుగొండ మండలంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆకాశ మబ్బులు గమ్మి గాలి దుమారం తో పాటు చిరుజల్లులు కురుస్తుండడం తో మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క మిర్చి గిట్టుబాటు ధర లేక నష్టాల బాట పట్టిన రైతులకు కల్లాలలో మిర్చి ఆరబెట్టిన వారు వాటిని కాపాడుకునేందుకు తార్పాలు వేసే పనిలో నిమగ్నమయ్యారు. వర్షం ఆగితే బాగుండు దేవుడా అని రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు.

# అంగరంగ వైభవంగా

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి నిరుపేదలకు అండగా నిలుస్తాం అని అన్నారు.మా ప్రజా ప్రభుత్వ ప్రయత్నానికి ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఆయన వెంట దేవరకొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి,తేర మణిపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల్, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడ్య నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీపీలు తేర సత్యం రెడ్డి,పాలెంక,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజి ఎంపీటీసీ నారాయణ నాయక్, యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమణ చెరలో దేవాలయ భూములు

మద్దిరాల మండలం గోరెంట్ల వేంకటేశ్వరస్వామి, శివాలయాల కింద 150 ఎకరాల భూమి ఉంటే సుమారు 30 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. నాగారం మండలంలోని ఫణిగిరి లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయం, శ్రీరామ ఆలయానికి సంబంధించిన భూముల ను కూడా పట్టాలు చేసుకున్నట్లు సమాచారం. చివ్వెంల మండలం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి గుడి కింద 26 ఎకరాల దేవాలయ భూమి ఉండగా 15 గుంటలు సబ్‌స్టేషన్ నిర్మాణానికి అందజేశారు. అది పోనూ మిగిలిన భూమిలో 5 ఎకరాల దాకా అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. చివ్వెంల మండలం ఉంద్రుగొండ ఫారెస్టు భూమి 2వేల ఎకరాలకు పైగా ఉండగా 100 ఎకరాల దాకా చుట్టు పక్కలా వారు అక్రమించు కున్నారు. పెన్‌పహాడ్ మండలంలోని నాగులపహాడ్ త్రికుటేశ్వర దేవాలయం కింద 4 ఎకరాల భూమి ఉండాల్సి ఉంది. కేవలం ఎకరం మాత్రమే ఉంది. పక్కా రైతులు అక్రమించుకొని పట్టాలు చేయించు కున్నారు. హుజుర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం పరిధిలో 650 ఎకరాలుంటే 350 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. ఎకరానికి రైతులు రూ.3వేలు కౌలు చెల్లిస్తున్నారు. దీనిలో కూడా 100 ఎకరాలు అన్యాక్రాంత మైనట్లు తెలుస్తుంది. మోతె మండలంలోని ఉర్లుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం పరిధిలో 80ఎకరాల భూమి ఉండాలి. 15 ఎకరాల భూమి అన్యాక్రాంత మైంది. ఎస్సారెస్పీ కాల్వల కింద 6 ఎకరాల భూమి పోయింది. కౌలు కూడా కొంత మంది చెల్లించడం లేదని తెలుస్తుంది. అయితే వరుసగా విమర్శలు రావడంతో దేవాదాయ శాఖ ఇప్పుడిప్పుడే మేల్కొంటుంది. కబ్జాకు గురైన భూములను సంరక్షించు కోవాలని రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు చేపట్టింది. దేవాలయాల సమీపంలో భూముల సర్వే నెంబర్లు బోర్డులపై రాసే కార్యక్రమం కొనసాగుతుంది. అక్రమించు కున్న వారు భూములను ఇవ్వకుంటే ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టుల్లో కేసులు నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు.

## ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 20,(జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర గురుకులా తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తుంగతుర్తి మండల కేంద్రంలోని ఆర్పిఆర్పి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీన నిర్వహించిన ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించినట్లు వివరించారు. మొత్తం 515 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. హాల్ టికెట్లు సంబంధిత వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాన్ని ఒకరోజు ముందు చూసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. పరీక్ష కేంద్రం వద్దకు ఉదయం 9.30 గంటలకు చేరుకోవాలన్నారు. పరీక్ష ప్యాడ్, బ్లూ, బ్లాక్ పెన్, ఆధార్ కార్డు, హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.



## కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా బచ్చలకూరి సుగుణ

**నేరేడుచర్ల( జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలుగా బచ్చలకూరి సుగుణ నియమితులయ్యారు. గురువారం హుజూర్నగర్ లోని పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా తన నియామక ఉత్తర్వులను అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన తోటి మహిళలను చైతన్యపరచి పార్టీ సూచనలతో ముందుకెళ్తామన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు అనురాధ మరియు పార్టీ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మునిసిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులకు, కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక సేవ కార్యకర్త శివలీలకు నేషనల్ అవార్డు అందజేత

**కనగల్లు ఫిబ్రవరి 21 (జనంసాక్షి)**



మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ పరిషత్ బొగ్గులకుంట కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేషనల్ అవార్డును సామాజిక సేవా కార్యకర్త, గ్రామీణ వైద్యురాలు కంబాల శివలీలకు శుక్రవారం అందజేసి ఆమెను పూలమాలలతో సత్కరించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ శివ లీల తన ఫౌండేషన్ ద్వారా అనాథలను, అక్కున చేర్చుకొని దుస్తుల పంపిణీ, అన్న వితరణ కార్యక్రమాలను నిర్వహిం చడం అభినంద నీయమని ఆమె సేవలను కొనియాడారు. శివ లీల చేసే సేవ కార్యక్రమాలను తమ ఫౌండేషన్ సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఒక్క లాభరణం కృష్ణ మోహన్ రావు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేరెళ్ల మల్యాద్రి, మూసా అలీ ఖన్, రేవతి శర్మ, ధనలక్ష్మి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానానికి ఎమ్మెల్యే వేముల ప్రత్యేక చొరవ..

### హర్షం వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు

**రామన్నపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**
రామన్నపేట పట్టణ కేంద్రంలో క్రీడ స్థలం కావాలని స్థానిక క్రీడ కారులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కోరగా తను తక్షణమే స్పందించి (లోతుకుంట ) పై భాగాన ఉన్న చెట్లను జెసిపి తో తొలగించి ఆట స్థలము చేయిస్తునందుకు ఎమ్మెల్యే వేముల కు క్రీడా కారులు , గ్రామ యువకులు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జెల్లా వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి. నాజర్, పట్టణ అధ్యక్షుడు జమిరోద్దీన్, అక్రమ్, కోట సుధాకర్, గొలుసులు ప్రసాద్, కరీం తదితరులు ధన్యవాదాలు తెలిపారు.





## ఉచిత మహా వైద్య శిబిరం

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళచెరువు, ఆరోగ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఖమ్మం వారి సౌజన్యంతో మేళ్లచెరువు మండలం వేపల మాదారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఉచిత మహా వైద్య శిబిరము నిర్వహించారు, ఇట్టి వైద్య శిబిరాన్ని సంస్థ వైస్ ప్రెసిడెంట్, (ఆపరేషన్స్)ఉత్తమ్ సింగ్ స్థానిక గ్రామ ప్రజా ప్రతినిధుల తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ భాగంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వేపల మాదారం గ్రామం నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని, పరిసర గ్రామాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద పరిసర గ్రామాల అభివృద్ధి కీ మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు,గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపు నందు న్యూరో, జనరల్ మెడిసిన్,ఎముకలు కీళ్లు మరియు యురాలజీ డాక్టర్లు పాల్గొని సుమారు 570 మందికి ఉచితంగా వైద్యాన్ని అందించి మందులు అందజేశారు ఈ క్యాంపు నందు డాక్టర్ భూపతి నాయుడు,డాక్టర్ గౌతమ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సాయి కిరణ్ పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇండియన్ బ్యూరో మైన్స్ చేపట్టినటి.బి హరేగా- దేశ్ జీతేగా కార్యక్రమంలో భాగంగా టి.బి (క్షయ వ్యాధి) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరావు, మైన్స్ డిజియం అప్పలరాజు, ఏజియం నరేష్, శ్రీనివాస్, రత్నం, హెల్త్ డిపార్టమెంట్ శ్రీను, హన్మంతరావు, గ్రామ ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

### లావుడియా బాషా నాయక్ జాతీయ అవార్డు గ్రహిత

**దేవరకొండ, ఫిబ్రవరి 21(జనంసాక్షి)**
శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286. వ జయంతిని విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జాతీయ అవార్డు గ్రహిత లావుడియా బాషా నాయక్ భోగ్ బండరో కార్యక్రమం నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహనీయులు సేవాలాల్ మహరాజ్ అని అన్నారు.దేశం, ధర్మం పట్ల సంత్ సేవాలాల్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం పని చేశారని, సేవాలాల్ మహరాజ్ దైవాంశ స్వరూపులని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా ఎన్ .రవి, వి.గోపి, ఎన్.శాంతి, ఎన్ జయ శిక్షణ పొందూచున్న మహిళలు పాల్గొన్నారు.





## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**చిట్యాల ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**
చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ ఉత్సవాలలో విద్యార్థులు పుస్తకాల ప్రదర్శన,పొడుపు కథలు, సామెతలు, పోతరాజు,పిట్టలదొర,గౌడు,బటులు లాంటి వేషధారణలో విద్యార్థులు అలరించారు.అంతేకాకుండా విద్యార్థులు నాటికలు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఉత్తమ ప్రదర్శనలు కనబరిచిన విద్యార్థులకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృభాషను సంరక్షించుకోవాలని తెలిపారు. హిందీ ఉపాధ్యాయులు బాలయ్య మాట్లాడుతూ ప్రస్తుతము ఆంగ్లభాషపై మక్కువ చూపడం మానేసి తెలుగు భాషను బాగా నేర్చుకోగలిగితే అన్ని భాషలు చాలా సరళంగా నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నైముద్దీన్,సాయిబాబా, మాధవి, నవ్య, సుస్మిత, శ్రీలత, తెలుగు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాష తల్లి పాల వంటిది..

**ఎంకే ర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం**




**దేవరకొండ, ఫిబ్రవరి 21(జనంసాక్షి):**
మనం,మన మాతృభాష అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మాతృభాషను, మన సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్.పృథు పేర్కొన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు మరియు ఆంగ్ల విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ మాతృభాష తల్లి పాల వంటిదని, పరభాషా పోత పాల వంటిదన్నారు. అందమైన లిపి కలిగిన భాష తెలుగు భాష అన్నారు.భారతదేశంలో మాతృ భాషకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.మాతృభాష ఉనికిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి జి కోటయ్య,ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎం ప్రభాకర్, పరీక్ష విభాగాధిపతి సిహెచ్ లింగమయ్య, తెలుగు లెక్చరర్ ఏ శ్రీను, ఆంగ్ల లెక్చరర్ యాదయ్య తదితర అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ మల్లారెడ్డి కి సన్మానం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21(జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని మాజీ కౌన్సిలర్ సామల మల్లారెడ్డి 8వ వార్డ్ కౌన్సెలర్ గా 5 సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకొని రాజీవ్ నగర్ కాలనీ అభివృద్ధికి సహకరించిన సందర్భంగా రాజీవ్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వారి నివాసంలో పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ అధ్యక్షులు తాటి యాదగిరి, ఉపాధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు శ్యామల యాదయ్య, గౌరవ అధ్యక్షులు ఎల్మటీ బస్వా రెడ్డి, కోశాధికారి చిటుకుల యాదగిరి, సభ్యులు చల్లా ధన్రాజు, దేవతల మహేష్ పాల్గొన్నారు.



# వాట్సాప్ సింహాలు ఎక్కువయ్యాయి
# నిజమైన సింహం పాయంనే

◆ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే ◆ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం

**పినపాక, ఫిబ్రవరి21(జనం సాక్షి):**
అబద్ధపు మాటలతో, అసత్య ప్రచారపు పునాదులపై కాంగ్రెస్ పార్టీని విమర్శించాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీకి మైలేజీ వస్తుందనుకోవటం వారి మూర?త్వమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం విమర్శించారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లోపల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. అబద్ధపు ప్రచారాలు చేస్తూనే బీఆర్ఎస్ పార్టీ అంతమవుతుందని ఆ పార్టీ నాయకులు కేవలం సోషల్ మీడియా సింహాలని, నిజమైన సింహాలంటే కాంగ్రెస్ పార్టీ నాయకులని వారిని ఏకతాటి పై నడిపించే నిజమైన నాయకుడు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అని అన్నారు. పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అబద్దాలు మాట్లాడితే అవి నిజం కావు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రోజువారీగా నెరవేరుస్తూనే ఉంది అని తెలిపారు. గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ వేయదని చెప్పినా టీఆర్ఎస్ నాయకుల తప్పుడు మాటలతో రైతులు బయంతో వారి పంటను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునే విధంగా చేశారని, ఇప్పుడు ప్రభుత్వం బోనస్ ఇవ్వగా ఈ సందర్భంలో బీఆర్ఎస్ నాయకులు ముఖం చాటేసారని అన్నారు, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాలను వెనక్కి నెట్టివేసిందని



రాష్ట్రం విచ్చినమయ్యే విధంగా చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చిన్నమైన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని, త్వరలోనే మిగిలిన అన్ని హామీలు కూడా నెరవేరుతాయని అన్నారు. కుల గణన చేసి దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిలిచిందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటిస్తారన్న ప్రభుత్వం ఆ మాటకు కట్టుబడి ఉందన్నారు. దానికి ఉదాహరణ బీసీ నాయకుడికి తానే అన్నారు. మండల అధ్యక్షులుగా బీసీ నాయకుని కొనసాగిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బీఆర్ఎస్ నాయకులు గత పది సంవత్సరాలలో వారు చేసిన అభివృద్ధి పైన గడిచిన సంవత్సర కాలంలోనే మేము చేసిన అభివృద్ధి పైన చర్చకు రావాలని ,బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన పథకాల అమలుపై అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చేసిన పథకాల అమలుపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. నిధులు నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వ నిరుద్యోగులను విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అసెంబ్లీలో ప్రకటించిన దన్నారు. పినపాక నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కేవలం పాయం వెంకటేశ్వర్లకే దక్కుతుందన్నారు. పాయమంటే పినపాక నియోజకవర్గానికి అభయమన్నారు. రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన అంతమై రామరాజ్య పాలన ప్రజాపాలన నడుస్తుందన్నారు. కానీ బిఆర్ఎస్ నాయకులకు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు అది కనిపించడం లేదా అన్నారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మాని ప్రజల శ్రేయస్సుకు ప్రతిపక్షాలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

**కల్లూరు ఫిబ్రవరి 21(జనంసాక్షి)**
కల్లూరు మండల పరిధిలోని పేరు వంచ గ్రామ శివారు గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణం సమీపాన ఖాళీ స్థలంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారము మేరకు కల్లూరు పోలీసులు శుక్రవారం సాయంత్రం దాడి చేశారు. సంఘటన సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పేరువంచ సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి సమీపంలో ముగ్గు వెంకటాపురంగ్రామానికి చెందిన చింతకాయల నరసింహారావు, పేరువంచ గ్రామా నికి చెందిన అడ్డంకి రామకృష్ణ, మరి కొంతమంది కోడిపందాలు నిర్వహిస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించి నరసింహారావు ,రామకృష్ణ లను అదుపులోనికి తీసుకోగా మరి కొంతమంది పరారైనట్లు తెలిపారు. ఈ దాడులలో 8 మోటర్ సైకిల్లు, రెండు కోడి పుంజులు ,రెండు కోడి కత్తులు ,మూడు సెల్ ఫోన్లు 1400 రూపాయలు స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకున్న ఇతర వ్యక్తులను స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి హరిత తెలిపారు.



## బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..

**చింతపల్లి, ఫిబ్రవరి 20(జనంసాక్షి)**
ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార%శీ% లో భాగంగా ఈరోజు చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల ,కుర్మేడు ,కురంపల్లి వింజమూరు, ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కొరకు ఎన్నికల ప్రచారం చేశారు, సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు మార్గదర్శకం వహించే దిశగా భారతదేశాన్ని తీసుకపోతున్నటువంటి మన ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో అన్ని ఎన్నికలు కూడా భారతీయ జనతా పార్టీ ప్రజల ఆశీస్సులతో విజయపథంలో నడుస్తుంది రాబోయే రోజుల్లో దక్షిణ భారత రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని తెలంగాణలో జరుగుతున్నటువంటి మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తున్నారని అన్నారు,
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు , దావ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎరిగిశెట్టి అనిత సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, కుక్కడపు, రామకృష్ణ, రాజేష్ సాగర్, బాల్ జంగయ్య గౌడ్, కట్ట సైదులు, గౌడుగు శ్రీనివాస్ యాదవ్, బజారు మహేష్ గోవింద్ రాజు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరికృష్ణపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

## ముక్కు రోజు రాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు

**దేవరకొండ,ఫిబ్రవరి 21(జనంసాక్షి)**
యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ పై వచ్చిన ఆరోపణలు అవాస్తమని ఇందులో స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు కిన్నెర హరికృష్ణపై ఓ ఛానల్ చేసిన ఆరోపణలు అవాసమని దేవరకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కు రోజు రాజు అన్నారు,శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చందంపేట మండలం లోని 4 గ్రామాల మాజీ సర్పంచ్ లు తమ గ్రామాలలో 2022-2023 సంవత్సరం లో పల్లె ప్రకృతి వానలు మరియు బృహత్ వనాల పనులకు సంబందించిన బిల్లులు వారి పదవి కాలంలో ఉన్నప్పుడు పని చేసిన వాటికి ఎంబి ద్వారా వారికి "చెక్ పవర్" ఉన్నందున కొంత బిల్లు లు తీసుకున్నారు.అనంతరం మిగిలిన పెండింగ్ బిల్లులు గత ప్రభుత్వం విడుదల చేయలేదు, కాలక్రమేనా వారి పదవి కాలం పూర్తయిన తర్వాత గ్రామ పంచాయతీ ఖాతాలో "బిల్లులు" జమ చేస్తే కొత్తగా ఎన్నికైన పాలక వర్గం మరియు సర్పంచ్ లు తమకు ఇవ్వరని భావించి. చట్టపరంగా ఎం బి రికార్డులు ఉన్నందున మాజీ సర్పంచులు "కిన్నెర ట్రేడర్స్" ద్వారా వారికి బిల్లులు చెల్లించాలని ఎంపీడీఓ కి వ్రాత పూర్వకంగా మాజీ సర్పంచులు విన్నవించుకున్నారు. తదనంతరం ఎంపీడీఓ సైతం జిల్లా ప్రాజెక్టు



ఆఫీసర్ (పీడీ ) కి వివరించగా "ట్రేడర్" ద్వారా తీసుకునే అవకాశం ఉన్నందున " కిన్నెర ట్రేడర్స్" ద్వారా బిల్లులు చెల్లించడం జరిగింది.ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదు కావాలని కొందరు అగ్రకులాల నాయకులు తమ నాయకుని ఎదుగుదలను చూడలేక లేనిపోని అ బండాలు వేసి కాంగ్రెస్ పార్టీకి మాయని మచ్చ తీసుకొస్తున్నారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కు రోజు రాజు అన్నారు.కొంతమంది కాంగ్రెస్ పార్టీ లో ఉన్న అసమ్మతి నేతలు, మరియు ఎమ్మెల్యే కు గిట్టని వారు, ప్రతిపక్ష పార్టీతో చేతులు కలిపి ఉద్దేశ్య పూర్వకంగా స్థానిక ఎమ్మెల్యేను , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ బద్నామ్ చేయడానికి కుట్రలు పన్నిన్నారు. ఆయన అన్నారు, కార్యక్రమంలో దేవరకొండ, చింతపల్లి, చందంపేట, కొండమల్లేపల్లి, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మంగ్య నాయక్, మహమ్మద్ ఇస్మాయిల్, కొండ్రపల్లి సుజిత్ యాదవ్, దుబ్బాచరణ్, నేనావత్ మోతిలాల్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, రసీల్ తదితరులు పాల్గొన్నారు.

## 24న షిఫా హాస్పిటల్ లో ఉచిత మేగా మెడికల్ క్యాంపు




**ఖమ్మం ఫిబ్రవరి 21, (జనంసాక్షి) :**
ఈనెల 24వ తేదీన ఎన్ ఎస్ టి రోడ్డు , కృష్ణవేణి మెస్ , భక్త రామదాసు కళాక్షేత్రం దగ్గర గల షిఫా హాస్పిటల్ లో ఉచిత మే గా మెడికల్ క్యాంప్ ను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఆరిఫ్ , డాక్టర్ అస్మా శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. షిఫా హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత మెగా మెడికల్ క్యాంప్ తల పెట్టామని పేర్కొన్నారు. ఆర్థో , గైనిక్ , ఎండి. ఫిజీషియన్ ఓపీ, 2,500 విలువగల బిఎండి , ఎముకల సాంద్రత పరీక్ష ,అర్థో, గైనిక్, యండి. పిజిషన్, రక్త పరీక్షలు, ఎక్స్ రేతో పాటు డాక్టర్ల సూచన మేరకు అన్ని పూర్తిగా ఉచితంగా అంద జేస్తామన్నారు. ప్రస్తుతం తమ ఆసుపత్రిలో ఒక ఓపీ తో ముగ్గురు డాక్టర్లను సంప్రదించ వచ్చని, ఈ చదవకాశం ద్వితీయ వార్షి కోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుండి వచ్చే మార్చి నెల 31వ తేదీ వరకు ఉంటుందని ప్రకటించారు.కాబట్టి,ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోగలరని విజ్ఞప్తి చేశారు.

## పట్టపగలే దొంగలు బీభత్సం

### 7.5 తులాల బంగారం,15 తులాల వెండి, రూ.20వేల నగదు చోరీ



**నేరేడుచర్ల,ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**
నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నర్సయ్య గూడెం ఐదో వార్డులో శుక్రవారం పట్టపగలు దొంగలు బీభత్సం సృష్టించారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పేరం వెంకన్న ఇంట్లోకి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులు, బీరువా పగల గొట్టి ఏడున్నర తులాల బంగారం, 15 తులాల వెండి,రూ.20 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు నేరేడుచర్ల ఎస్సై ఎ.రవీందర్ తెలిపారు. భార్య వ్యవసాయ పనులకు వెళ్ళగా,పురుగు మందుల కంపెనీలో పనిచేస్తున్న వెంకన్న మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చేవరకు తలుపులు తెరిచి ఉండడం తో 100 నెంబర్ కు డయల్ చేయగా పోలీసులు వచ్చి ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చెప్పారు.

## తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా నూతన కమిటి ఎన్నిక

### ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ సర్దార్ హుస్సేన్ భట్టు రాజేంద్ర నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక



**ఖమ్మం, (జనంసాక్షి) :**
తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్య దర్శులుగా షేక్ సర్దార్ హుస్సేన్ భట్టు రాజేంద్ర నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్ రావు సమక్షములో ఖానాపురం హవేలి నూర్ రెసిడెన్సిలో జిల్లా జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి పార్టీ నిర్మాణంలో భాగంగా ఈ సమావేశంలో పార్టీ మండల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం నగర అధ్యక్షులుగా బెల్లంకొండ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా షేక్ మహ్మద్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బయ్యారం ఉక్కు కర్మాగారము నిర్మించాలని ది.24.02.2025న జరిగే అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు తెలుపుతుందని అలాగే అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని తీర్మానించారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం కేటాయించాలని ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ సమావేశములో తీర్మానించినారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఇంచార్జి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ నూతన కార్యవర్గం అందరూ పార్టీ కొరకు శక్తి వంచన లేకుండ కృషిచేయాలని పార్టీ నిర్మాణముపై దృష్టిపెట్టి ప్రజా సమస్యలను పరిష్కారాల కొరకు పనిచేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ మాట్లాడుతూ నాకు జిల్లా అధ్యక్షులుగా ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రో.కోదండరామ్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొపగాని శంకర్రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఖమ్మం జిల్లా లో టీజేఎస్ పార్టీ కృషిచేస్తామని అన్నారు.

## పోచంపల్లిలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21(జనంసాక్షి):**
పోచంపల్లి మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, దుబ్బాక జగన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతలు గాంచిన, నిత్యం పర్యాటకులతో సందడిగా ఉండే పోచంపల్లి మండల కేంద్రంలో కనీసం అత్యవసర వైద్య సేవలు లేవని అన్నారు. పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం ఆరు పడకలు మాత్రమే ఉన్నాయని వైద్యులు సాయంత్రం సమయంలో అందుబాటులో ఉండకపోవడం వల్ల అత్యవసర వైద్య సేవల కోసం హైదరాబాద్ కు ప్రాణాలను అర చేతిలో పట్టుకొని వెళ్లాల్సి వస్తుందని, పోచంపల్లిలో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండకపోవడం వల్ల మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ హైదరాబాద్ కు ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లి లక్షల రూపాయలను దారపోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పోచంపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గసభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, నాయకులు జంగారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



### ఆసుపత్రి ఆవరణలోని షెడ్డులో గుర్తు తెలియని

## వృద్ధురాలి మృతదేహం

### నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

### దుర్వాసన వస్తుండడంతో గుర్తించిన రోగులు

**నల్లగొండ బ్యూరో,ఫిబ్రవరి21,జనంసాక్షి**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో దారుణం వెలుగు చూసింది.శుక్రవారం ఆసుపత్రి ఆవరణలోని షెడ్డులో గుర్తుతెలియని వృద్ధురాలి (75) మృతదేహం లభ్యమైంది.నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రి షెడ్డులో వృద్ధురాలు మృతి చెందినా ఆసుపత్రి సిబ్బంది గానీ, ఆసుపత్రికి వచ్చేవారు ఎవరూ గాని గుర్తించకపోవడం గమనార్హం.ఆస్పత్రి పరిసరాలను సిబ్బంది పరిశీలించకపోవడం శోచనీయం. శుక్రవారం మధ్యాహ్నం షెడ్డు నుండి దుర్వాసన వస్తుండడంతో గుర్తించిన వారు షెడ్డులో చూడగా వృద్ధురాలి మృతదేహం కనిపించింది.విషయాన్ని ఆసుపత్రి సిబ్బందికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన షెడ్డులో ఉన్న మృతదేహాన్ని పోస్టుమార్టం రూముకు తరలించారు.విషయం బయటకు పొక్కకుండా ఆసుపత్రి సిబ్బంది గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించారు.కాగా మృతి చెందిన వృద్ధురాలి వివరాలు తెలియాల్సి ఉంది.



వృద్ధురాలు చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిందా లేక అనాధగా ఉంటూ షెడ్డులో తలదాచుకుందా అన్న వివరాలు సంబంధిత అధికారుల విచారణలో తెలాల్సి ఉంది.



# ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారే..

**అశ్వారావుపేట ఫిబ్రవరి 21 (జనం సాక్షి):**
అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం గుర్రాలచెరువు రోడ్డు నందు గల జీవనశ్రీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండె,లివర్ సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఆసుపత్రి యాజమాన్యంచే ఉచితంగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. పట్టణ ప్రజలు ఈ ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగ పరుచుకొని ఆసుపత్రి యాజమాన్యానికి సహకరించి తమ సమస్యలను తెలుసుకుని మెరుగైన వైద్య నిమిత్తం తీసుకోవలసిన తగు జాగ్రత్తలను తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం ఆ ఆసుపత్రి నందు అశ్వారావుపేట మాజీ ఉప సర్పంచ్ రేమళ్ల కేధర్నాధ్ తండ్రి అనారోగ్యంతో ఆసుపత్రి నందు జాయిన్ అయ్యి చికిత్స పొందుతుండగా పరామర్శించి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సంబంధిత డాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# తోటమల్ల నియామకం పట్ల హర్షం

**చర్ల, ఫిబ్రవరి 21 జనంసాక్షి**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ మాల మహానాడు అధ్యక్షులుగా తోటమల్ల రమణ మూర్తి ని నియమించడంతో మాల మహానాడు జిల్లాలో బలమైన శక్తిగా మారనున్నదని మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు అన్నారు.జాతీయ మాల మహానాడు జిల్లా నూతన అధ్యక్షులుగా తోటమల్ల రమణ మూర్తి ని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్ బుధవారం నియమించిన విషయం పాఠకులకు విధితమే.ఈ నేపథ్యంలో ఆయన నియామకాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని మాల మహానాడు కార్యాలయంలో మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల అధ్యక్షులు గోపాలరావు మాట్లాడుతూ రమణమూర్తి నియామకం తో జిల్లాలో మాల మహానాడు బలమైన శక్తిగా మారనున్నదని జోస్యం చెప్పారు.ఆయన నియామకానికి కృషి చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్, రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సీ వర్గీకరణ పై వివిధ రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న విధానాలను తప్పుపట్టారు. దళితులు ఐక్యమత్యంగా ఉండి రిజర్వేషన్ శాతాన్ని పెంచుకునేలా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దళితులకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అంశం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు.2014 నుండి ఎస్సీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, భద్రాచలం నియోజకవర్గం నాయకులు తోటమల్ల విజయరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్, నాయకులు కుప్పా నిరంజన్, దొడ్డా వెంకటేశ్వర్లు, చింతల నాగేంద్ర, మంచాల చంటి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం : డాక్టర్ నవ్య కాంత్

**కల్లూరు ఫిబ్రవరి21(జనంసాక్షి):**
పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ వేలాది కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని డాక్టర్ నవ్య కాంత్ తెలిపారు. దీనిలో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను పట్టిపీడిస్తున్న క్షయ మహమ్మారిని తరిమికొట్టి క్షయ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. నవ్యకాంత్ సహకారంతో కల్లూరు పీహెచ్సీ పరిధిలో గల కిష్టయ్య బంజార గ్రామ పంచాయతీలో టీబీ వ్యాధిపై ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తుల నుంచి టీబీ వ్యాధి లక్షణాలున్న వారి నుంచి కళ్ళే నమూనాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబీ నోడల్ పర్సన్ రామారావు మాట్లాడుతూ కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి పంచాయతీని టీ.బి. ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం టీబీ నిర్మూలన విభాగంలోని టీబీ చికిత్స సూపర్వైజర్ వై.సురేష్, ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్, వైద్య సిబ్బంది సహకారంతో పనిచేస్తున్నామని తెలియజేశారు. కిష్టయ్య బంజార గ్రామపంచాయతీని టీబీ రహిత పంచాయతీగా మార్చడం కోసం కృషి చేస్తున్నామని, తెలిపారు.ప్రజలు టీబీ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండి,టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు., క్షయ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టిక ఆహారం




గురించి వివరించారు. టీబీ వ్యాధి అంటరాని వ్యాధి కాదని అంటువ్యాధి మాత్రమేనని, దగ్గినప్పుడు తుమ్మినప్పుడు నో టికి కర్చీఫ్ అడ్డుపెట్టుకోవడం వల్ల టీబీ వ్యాధి పక్కవారికి వ్యాపించదు అని తెలియజేశారు. టీబీ వ్యాధికి సంబంధించిన మందులు,పరీక్షలు పూర్తి ఉచితంగా ప్రభుత్వ%శీ% అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ టీ.వీ సత్యనారాయణ, ఏఎన్ఎం విజయలక్ష్మి నిర్మల,ఆశా కార్యకర్తలు రాణి, లక్ష్మి, పాల్గొన్నారు.

# మిర్చి క్వింటాళ్లకు కనీసం మద్దతు 25 వేలు ఇవ్వాలి



**చంద్రుగొండ, ఫిబ్రవరి 21( జనంసాక్షి):**
మిర్చి క్వింటాలకు కనీసం మద్దతు ధర 25వేల రూపాయలు వాళ్ళని చంద్రుగొండ మండల రైతు సంఘం నాయకులు పెద్దిని వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్చి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై మిర్చి కల్లాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 నుంచి మిర్చి పంటకు తామర వైరస్ ప్రభావం ద్వారా దిగుబడి తక్కువగా ఉండటంతో ఖర్చులు పెరిగి రైతులు నష్టాలకు గురయ్యారని అన్నారు. ఈ సంవత్సరం మిర్చి పంట ఆశాజనకంగా ఉండి దిగుబడి వచ్చిన మద్దతు ధర లేకపోవడంతో రైతులు పెట్టిన ఖర్చుకు అసలు కూడా రాని పరిస్థితి ఏర్పడి రైతులు దిగాలుగా ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని మిర్చి క్వింటాలకు 25 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించక పోతే రాబోయే రోజుల్లో రైతాంగాని ఐక్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా ,చల్లపల్లి రాజా, రైతులు దడిగల శీను, ఎలమందల లక్ష్మణ్, బడుగు సురేష్ ,అంతటి మోహన్ , తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల

**రామన్నపేట,ఫిబ్రవరి 22 (జనంసాక్షి):**
మండలంలోని రంగమ్మగుడెం గ్రామానికి చెందిన సూదగాని బాలయ్య కుమార్తె వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృధ్విరాజ్, పిట్ట వెంకట్ రెడ్డి, గెగ్గెనపల్లి నరేందర్ రెడ్డి, బుచ్చిబాబు, ఎండి అక్రమ్ తదితరులు ఉన్నారు.

# సొంత కుమార్తె పై అత్యచారం చేసినా నిందుతునికి 20సం. జైలు శిక్ష

**కట్టంగుర్ ఫిబ్రవరి 21(జనం సాక్షి)**
2023 సం లో కట్టంగూర్ మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన అక్కెనపల్లి ఆంజనేయులు ఆరవ తరగతి చదువుతున్న తన సొంత కుమార్తెను ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో అత్యాచారం చేసి ఎవ్వరికీ చెప్పవద్దని బెదిరించాడు.తన తల్లి పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి గమనించి అడగగా,కూతురు జరిగిన విషయం వివరించింది. వెంటనే తల్లి కట్టంగూర్ పోలీసు స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు చేయడం తో నిందితుడు అక్కనపల్లి ఆంజనేయులుపై కేసు నమోదు చేసి సరైన ఆధారాలను కోర్టుకి సమర్పించగా నిందితుడిని న్యాయమూర్తి దోషిగా నిర్ధారించి 20 సం జైలు శిక్ష జరిమానా విధించడం జరిగింది.ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ ఎస్ రాఘవరావు,సి శ్రీనివాస రెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రాజు అప్పటి ఎస్ ఐ ప్రస్తుత సిఐ కొండల్ రెడ్డి,ఎస్సై ఎం.రవీందర్, వేముల రంజిత్ కుమార్,రువ్వ నాగరాజు,కల్పన,లీగల్ ఆఫీసర్, బరోసా సెంటర్,నల్గొండ కోర్టు లైజెనింగ్ ఆఫీసర్స్ పి నరేందర్, ఎన్ మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## పోలీసుల అదుపులో పేకాటరాయుళ్లు

### ఏడుగురిపై కేసు నమోదు

**కారేపల్లి, ఫిబ్రవరి21(జనంసాక్షి):**
కారేపల్లి మండలం మాధారంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని కారేపల్లి పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. మాధారంలో పేకాట అడుతున్నారని పక్కా సమాచారంతో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న వ్యక్తుల నుంచి ఏడు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్రవాహనంను సీజ్ చేశారు. కావేరి వెంకన్న, చిలక అప్పారావు, మూతి రాంబాబు, మూతి నాగేశ్వరరావు, తిరుమలగిరి ప్రసాద్, ఎల్లబోయిన నాగేశ్వరరావు, కోయల ఉమామహేశ్ లపై కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**నేరేడుచర్ల,ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు రావుల స్వరూప్ రూ.5000 లు,పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కొణతం వెంకటరెడ్డి రూ.3000లు వెచ్చించి 50 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు జీలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాతృభాషపై మక్కువ కలిగి ఉండాలని, విద్యార్థులు భాషలో చక్కగా చదవడం, రాయటంలో నైపుణ్యం సాధించాలన్నారు.భాష నైపుణ్యముతో విజ్ఞానాన్ని సంపాదించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, ఉపాధ్యక్షుడు కర్రీ సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు,చిత్రం విశ్వనాథ్, పూర్ణచంద్రరావు, పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు బి. బికోజి బాలు,వీరబాబు, రషీద్ ఖాన్, జానకిరాములు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, జానయ్య, హాశ్వన్, భానుమతి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, పిడి యాదగిరి, లాల్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.







# రుణం తీర్చుకోలేనిది

- ఎల్ఆర్ఎస్ పై హర్షం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి
- సహకరించిన డిప్యూటీ సీఎం భట్టి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు
- సబ్సిడీ గడువు ఆరు నెలలు పొడిగించాలి వత్సవాయి రవి
- శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో సి. యం, రెవిన్యూ మంత్రిల చిత్ర పటాలకు పాలాభిషేకం..

**ఖమ్మం, (జనం సాక్షి):** ఎల్ఆర్ఎస్ ను ( ల్యాండ్ రెగ్యులేషన్ పథకం) ప్రకటించటం హర్షనీయం అని, ప్రభుత్వం ఋణం ఎలా తీర్చుకోవాలలో తెలియటం లేదని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి కొనియాడారు. గురువారం నగరంలోని శ్రీ బాలాజీ ఎస్టేట్ ఆధ్వర్యంలో ఎల్ ఆర్ ఎస్ ప్రకటించడం పై ధన్యవాదాలు తెలుపుతూ సభ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అకుంఠిత దీక్షతో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దా నాన్ని నిలబెట్టుకుందన్నారు. అంతే కాకుండా 25% సబ్సిడీని ప్రకటించటం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ఏజెంట్ మిత్రులకు వరంగా మారిందన్నారు. గత ప్రభుత్వం విధానం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యారని తన ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగా దాదాపు నాలుగున్నర సంవత్సరాల వ్యాపార కాలం వృధా ప్రయాసగా మారిం దని వాపొయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే ఎల్ఆర్ఎస్ సమస్యను పరిష్కరించిందని తెలియజేశారు. 25 శాతం సబ్సిడీ ప్రభుత్వం ప్రకటించటం హర్షించదగ్గ అంశమని కానీ ఇలా సబ్సిడీ ప్రకటిస్తారని మీము ఊహించలేదని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ సదవ కాశాన్ని సద్వి నియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. సబ్సిడీ గడువు కాలం మార్చి 31 వరకు ఇవ్వటం తమకే కలిసొచ్చే అంశం అయినప్పటికీ ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఇక ప్రారంభించాల్సి ఉంటుంది. ప్లాట్లు కొన్నవారికి రిజిస్ట్రేషన్ కు గడువు కాలం పడుతుంది కాబట్టి సబ్సిడీ సమయాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఊపొందుకొని ప్రభుత్వానికి రెవెన్యూ పెరిగిద్దని ఆశించారు. ఇంతటి బృహొత్తర కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, మంత్రివర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు ఆఫీస్ ఇంచార్జ్ పోగుల రవికుమార్ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు షేక్ తాజుద్దీన్, కాసాని శ్రీశైలం, గాలి నారా యణ, తోట వెంకటేశ్వర్లు, , బాబు రావు, జానీ భాష,వసీం, కళ్యాణ్ చౌదరి, సాయి కిరణ్, శ్రీకృష్ణ,ప్రశాంత్, శ్రీనివాస రావు, మల్లికార్జున్, పిఎన్ఆర్ ఏఎన్ఆర్, రవి కుమార్, కృష్ణ చౌదరి, రజినీకాంత్ చంద్రన్న గౌడ్ ఉపేందర్, సుమన్, అల వాలనారాయణతదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్ కుమార్ ఆశయ సాధనకు పునరంకితం కండి

○ నివాళులర్పించిన మాజీ మంత్రి అజయ్ కుమార్ , పువ్వాడ నాగేశ్వరరావు

**ఖమ్మం, (జనంసాక్షి ) :** దివంగత కమ్యూనిస్టు నేత పువ్వాడ ఉదయ్ కుమార్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ జాతీయ సమితి -సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా సమాజ మార్పు కోసం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోనీయుడు పువ్వాడ ఉదయ్కుమార్ అని ఆయన తెలిపారు. పువ్వాడ ఉదయ్కుమార్ 19వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మమత ఆసుపత్రిలోని ఉదయ్ ఘాట్లో స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ -విద్యార్థి దశ నుంచి వామపక్ష భావాజలంతో ఉదయ్కుమార్ పనిచేశారని ఖమ్మం నగరంలో పేదల నివాస స్థలాల కోసం ఆయన సాగించిన పోరాటం అజరామరమన్నారు. నిర్బంధాలకు సైతం వెనకాడకుండా వేలాది మంది నిరుపేదల గూడు కోసం అనేక పోరాటాలకు నేతృత్వం -వహించారన్నారు. సజామం పట్ల అవగాహన కలిగి అభ్యుదయ భావజాలంతో పనిచేసిన ఉదయ్కుమార్ ధన్యుడన్నారు. సమాజాన్ని పాలక -వర్గాలు మతం, కులం పేర విభజన చేయాలని చూస్తున్నాయని ఇటువంటి పరిస్థితులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఆశయ సాధన కోసం ఉదయ్కుమార్ తుదిశ్వాస వరకు పని చేశారో ఆ ఆశయ సాధనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వర రావు, సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ నాయకులు పోటు పూర్ణ, సిపిఐ కార్యాలయ కార్యదర్శి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





**ఆటో వర్కర్లకు దుస్తుల పంపిణీ :**

పువ్వాడ ఉదయ్కుమార్ 19వ వర్ధంతిని పురస్కరించుకుని ఆటో కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ -నాగేశ్వరరావు, మమత సంస్థల డైరెక్టర్ డాక్టర్ నరేన్ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ ఉదయ్కుమార్ పేదల అభ్యున్నతి కోసం తుదిశ్వాస వరకు పనిచేశారని గుర్తు చేశారు. పేదల అభ్యున్నతి కోసం పాలక వర్గాలు కృషి చేయాలని ఆయన సూచించారు. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నివాళులర్పించిన మాజీ మంత్రి అజయ్**

పువ్వాడ ఉదయ్కుమార్ 19వ వర్ధంతి సందర్భంగా స్థానిక మమత ఆసుపత్రిలోని ఉదయ్ ఘాట్ వద్ద అజయ్కుమార్ ఉదయ్కుమార్ స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశయంతో పనిచేసిన ఉదయ్కుమార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. తుదిశ్వాస వరకు పేదల పక్షాన పోరాటాలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మహ్మద్ సలాం, ఏనుగు గాంధీ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్ నగర్ :**

వైఎస్ఆర్ నగర్ పువ్వాడ ఉదయ్కుమార్ 19వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి సిపిఐ నాయకులు, ఆటో కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

◆ తహసీల్దార్ కువినతి పత్రం ఇచ్చిన సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నాయకులు..



**ఆత్మకూర్ ఎస్ (జనం సాక్షి):** ఆత్మకూరు మండల పరిధిలోగల ఏపూరు రామన్నగూడెం వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, దీనిని వెంటనే అరికట్టాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం ఆత్మకూరుఎస్ మండల తాహసిల్దారు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. ఏపూరు రామన్నగూడెం వాగు నుండి ఇసుకను ఆక్రమణదారులు రాత్రి వేళలో దొంగ చాటుగా తరలిస్తూ, అక్రమ దందాలకు పాల్పడుతున్నారని, అడిగిన వారిని బెదిరిస్తున్నారని వారుఆరోపించారు.ఇసుక అక్రమ రవాణా ద్వారా భూగర్భ జలాలు అడుగంటిపోయి, భవిష్యత్తులో తాగునీరు, సాగునీరుకు తీవ్ర కొరత ఏర్పడుతుందన్నారు.వ్యవసాయంలో సంక్షోభం ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. అక్రమ ఇసుక రవాణా ద్వారా ఇసుక అక్రమ రవాణాలను ఏ అధికారి పట్టించుకోవడంలేదని అన్నారు.తక్షణమే మండల తాహసిల్దారు,ఎస్ఐ వెంటనే ఇసుక అక్రమ రవాణా దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, డివిజన్ నాయకులు ఎస్కే గులాం హుస్సేన్, మాసిరెడ్డి నవీన్ రెడ్డి,సామ సత్తిరెడ్డి, సామ మల్లారెడ్డి, గోగుల వీరబాబు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విటిజి సిఇటి పరీక్షకు ఏర్పాట్లు పూర్తి




పాల్వంచ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) : పాల్వంచ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఈనెల 23వ ఆదివారం జరుగు విటిజి సిఇటి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్ మరియు గుర్తింపు కార్డుతో హాజరుకావాలని కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక కిన్నెరసాని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నందు 23వ తేది నిర్వహించే ఈ పరీక్షకు 5వ తరగతి అర్హత పరీక్ష తో పాటు 6, 7 ,8, 9 తరగతిలో గల బ్యాక్ లాగ్ ఖాళీల కు సంబంధించి మొత్తం 160 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించబోతున్నామని అన్నారు. అందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పాల్వంచ నుండి కిన్నెరసాని డ్యాం సైట్ కు బస్సు సౌకర్యం లేని కారణంగా ఆటోలలో తగు జాగ్రత్తలతో రావాలని, సకాలంలో కేంద్రానికి రావాలని, పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్పొరేట్ రాజకీయం

### పదవుల కొనుగోలు యత్నాన్ని తిప్పికొట్టండి - టీజేఎస్ నేత గోపగాని




కారేపల్లి, ఫిబ్రవరి21(జనంసాక్షి) : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్పొరేట్ రాజకీయం నడుస్తుందని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోపగాని శంకర్‌రావు విమర్శించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పన్నాల గోపాల్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ శుక్రవారం కారేపల్లి మండలంలోని పాఠశాలలో టీజేఎస్ ప్రచారం నిర్వహించింది. ఈసందర్భంగా గోపగాని శంకర్‌రావు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి చొరబడి రాజకీయాలను కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవుల కొనుగోలు చేసే ప్రయత్నాన్ని ఉపాధ్యాయ ఓటర్లు తిప్పికొట్టాలని కోరారు. తెలంగాణ నియంత పాలన నుండి విముక్తి పొంది స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటుందన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానికి ధైర్యంగా చెప్పగలిగే విధంగా పాలన సాగుతుందని కితాబునిచ్చారు. ఉచితాలు దుర్వినియోగం అవుతున్నాయని దానికి ఉచిత ఆర్టీసీ పథకం నిదర్శనమన్నారు. ఉచిత ప్రయాణం విద్యార్థినులు, సీనియర్ సిటిజన్లకు మాత్రమే ఉండాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉచితాలపై రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకోవాలన్నారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్నారన్నారు. టీజేఎస్ ఉద్యమాల పంతులు పన్నాల గోపాల్‌రెడ్డికి మద్దతు ఇస్తుందన్నారు. 310 జీవో వ్యతిరేకంగా పోరాడి సవరణకోసం గోపాల్‌రెడ్డి పోరాటాలు చేశారని ఆయనను గెలిపించుకోవటం ద్వారా ప్రొఫెసర్ కోదండరాం వెన్నుదన్నుగా నిలుద్దామన్నారు. ఈకార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షులు సర్దార్ హుస్సెన్, ప్రధానకార్యదర్శి బట్టు రాజేందర్‌నాయక్, ఖమ్మం నగర అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిడాబా పై నుండి క్రింద పడి యువకుడు మృతి

### ఎస్సై జి. ముత్తయ్య



హుజూర్ నగర్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి): ఇంటిడాబా పై నుండి క్రింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటుచేసుకుందని ఎస్సై జి. ముత్తయ్య తెలిపారు. శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తుమ్మలపల్లి సాయిరాం (33 సం.) ఫిల్మ్ ఇండ్రస్ట్రీ నందు కేమరామెన్ గా పనిచేస్తు కుటుంబ సభ్యులతో కలిసి వనస్థలిపురం నందు గల చిత్రా సీమ కాలనీలో ఉంటున్నాడు. నిన్నటి రోజున తన స్నేహితుడైన నవీన్ తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని తన మామ సామనూరి నాగరాజు ఇంటికి కార్ లో వచ్చి, నాగరాజుతో మాట్లాడి, కుమారుడిని శ్రేయన్స్ ను చూసి తిరిగి రాత్రి హుజూర్ నగర్ పట్టణంలోని నరేశ్ భావ ఒరుగంటి శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి రాత్రి అందాజా 10-20 గంటల సమయంలో ఇరువురు డాబా ఎక్కి మద్యం త్రాగుచుండగా ప్రమాదవశాస్తూ సాయిరాం డాబా పై నుండి క్రింద పడి తలకు బలమైన గాయం తగిలి చనిపోయినాడని, తన కుమారుడి మరణంపై అనుమానం కలదని మృతుని తల్లి తుమ్మలపల్లి పద్మావతి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రాములునాయక్

కారేపల్లి, ఫిబ్రవరి21(జనంసాక్షి) : కారేపల్లి మండలం గేటుకారేపల్లిలో వివాహ వేడుకకు శుక్రవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరైనారు. గేటుకారేపల్లిలో వ్యాపారవేత తోటకూరి పిచ్చయ్య బావమర్ది మండెపూడి సత్యనారాయణ కుమారుడి వివాహం సందర్భంగా వేడుకను నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వరుడుని ఆశీర్వదించారు. ఈవేడకలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, సొసైటి డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బాణోత్ దేవ్లా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు రావూరి వెంకట్రామయ్య, అజ్మీర వీరన్న, జవ్వాజి శ్రీనివాసరావు, పాటి రాంబాబు, హన్మకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను మభ్యపుచ్చుతున్న కేంద్రరాష్ట్ర పాలకులు

### మాధారంలో భాగం రామనర్సయ్య వర్ధంతి

కారేపల్లి, ఫిబ్రవరి21(జనంసాక్షి) : ప్రజలను మభ్యపుచ్చుడు ఉద్రేక మాటలతో కేంద్రరాష్ట్ర పాలకులు కాలం వెళ్లదీస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండలకార్యదర్శి కే.నరేంద్ర విమర్శించారు. శుక్రవారం మాధారంలో అమరజీవి భాగం రామనర్సయ్య 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో తీరని అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రం ఇద్దరు మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఇస్తానన్నా ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు, పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి వాటి ప్రస్తావన లేక పోవటం సిగ్గుచేటన్నారు. అమెరికా ట్రంప్ ప్రభుత్వం భారత పౌరులను బేడీలతో దేశానికి తిప్పి పంపటం, భారత పై దిగుమతి సుంకాలు పెంచటం వంచి చర్యలు తన ఎదుటే జరుగుతున్న మోడీ ఖండించకపోవటంతో ప్రపంచంలో భారత ప్రతిష్ట పలుచనైందన్నారు. రాష్ట్రం రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన ఆర్ గ్యారంటీలు,420 హామీలు తుస్సుమనిపించి ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకుంటున్నారన్నారు. ఏడాది పూర్తయిన రెండు లక్షల ఉద్యోగాలు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు 2500 ఆర్థిక సహాయం అందలేదన్నారు. రైతు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీలను షరతులతో లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేశారని విమర్శించారు. మాధారం ప్రాంతంలో పేదల ప్రజల పెన్నిదిగా అనేక ప్రజా సమస్యలను పరిష్కరించారన్నారు. ఎర్ర జెండా అభివద్ధిలో భాగం రామ నరసయ్య చేసిన త్యాగం మరవలేని దన్నారు. ఈ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) తుమ్మోజు రామమ్మూర్తి, పాపినేని నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు జి నరసింహారావు, గుర్రం వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి సతీష్, పొట్లకాయల రమేష్, జడల నాగేశ్వరరావు, కప్పెర రంగారావు, భాగం వెంకట అప్పారావు, చెరుకూరి వెంకన్న, సర్వయ్య, గుర్రం నరసింహారావు, సక్రు, భాగం రామ నరసయ్య కుమారుడు భాగం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ(ఎం)పార్టీ క్షేత్రస్థాయిలో పోరాటాలు

### సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి



హుజూర్ నగర్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి): క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తామని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో రెడ్ బుక్ డే సందర్భంగా హుజూర్ నగర్, మఠంపల్లి, గరిడేపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల స్థాయి సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇండ్లు,ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డుల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం సొంత స్థలము ఉన్న ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు ఇస్తానన్నారు. ప్రస్తుతం నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని అంటు న్నారని, వేలాదిమంది పేద ప్రజలు ఇల్లు లేక అల్లాడుతున్నారని, స్వంత స్థలం ఉన్న ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. పేద ప్రజలకు పనులు లేక, ఆర్థికంగా కుంగిపోతున్నారన్నారు. నిత్యావసర వస్తువుల రేట్లు పెరగడంతో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందన్నారు. మిర్చికి ధర లేక మిర్చి రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. మిర్చికి క్వింటాకు 25 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దుగ్గి బ్రహ్మం, పట్టేపు సైదులు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, పార్టీ మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, మాలోత్ బాలునాయక్ కందుల సుందరమౌళీశ్వర్ రెడ్డి, పాశం వెంకటనారాయణ, ఇందిరాల త్రివేణి, చిన్నం వీరమల్లు, తుమ్మల సైదులు, తుమ్మకమయోన, జక్కుల వెంకటేశ్వర్లు, యానాల సోమయ్య, రేపాకుల వీరస్వామి, మదూరి నరసింహచారి, దొస్పాటి భిక్షం, బోయిల అర్జున్, శాఘంరెడ్డి జగన్మోహన్ రెడ్డి, యారబోలు గోవిందరెడ్డి, మద్దూరి వెంకటరెడ్డి, గుండు సైదులు, మసిని శంభయ్య, ప్రమీల, పంగా వెంకటి, శీలం వెంకన్న, దుగ్గి వేణు, మీసాల వీరబాబు, చందాల బిక్షం, సిద్దల వెంకటయ్య, దుగ్గి వేణు, మీసాల వీరబాబు, మోహన్ రెడ్డి, వెంకటేష్ నాయక్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

## ◆సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి..




**తుంగతుర్తి ఫిబ్రవరి 21 (జనంసాక్షి)**
చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ జలాలను కాలువ ద్వారా విడుదల చేసి రైతులు వేసిన పంట పొలాలను రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సిపిఎం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి,మద్దిరాల నూతనకల్ మండలాలకు ఎస్సారెస్పీ నీటి విడుదల కోసం అధికారులు సమీక్ష నిర్వహించి చివరి భూములకు నీళ్లు అందించి,రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. రబీ సీజన్లో రైతులు వేసిన పంటలకు భూగర్భ జలాలు అడుగంటిపోయి నీళ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నదృష్ట్యా ప్రభుత్వ అధికారులు ఎస్ ఆర్ ఎస్ పి కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రైతాంగం నీటిని విడుదల చేయాలని ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు.ఎస్సారెస్పీ కాలువ మీద ఆధారపడి పంటలు వేసినటువంటి రైతాంగం పొలాలు ఎండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎస్సారెస్పీ కాలువల ద్వారా చివరి భూముల వరకు నీటిని అందించి పంటలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన,అధికారుల పైన ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో జాప్యాన్ని ప్రదర్శిస్తుందని అన్నారు.ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాల అమలు కోసం తీసుకున్న దరఖాస్తులపై సమగ్ర విచారణ జరిపి అర్హులందరికీ అందించాలని డిమాండ్ చేశారు.వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాలలో త్రాగునీటి కోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధుల పరిపాలన లేకపోవడంతో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యేక అధికారులు వాటిపై దృష్టి సారించాలని అన్నారు. ఎండిపోతున్న రైతుల పంట పొలాలను కాపాడడానికి నీటిని విడుదల చేయకపోతే రైతాంగాన్ని ప్రజలను సమీకరించి ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి సిపిఎం మద్దిరాల మండల కార్యదర్శి పోలోజు సైదులు తిరుమలగిరి మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య నాయకులు జాజుగాల ముత్తయ్య, జోగునూరీ దేవరాజు,కూసు సైదులు,దీకొండ ఉపేందర్ వజ్జె సైదులు,వనం సోమయ్య, బానోతు టీక్యా,విమల,మధు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంపై అవగాహన

**పర్యవేక్షణ అధికారులపై ఆగ్రహం వ్యక్తం..**

**అస్తవ్యస్తంగా నర్సరీల నిర్వహణ... అధికారుల నిర్లక్ష్యం**

**నర్సరీ కి సంబంధించిన బిల్లులు చెల్లించండి**

**నల్లగొండ జిల్లా డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శేఖర్ రెడ్డి**



**మర్రిగూడ, ఫిబ్రవరి21,( జనంసాక్షి)**
మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి గ్రామంలో శుక్రవారం నల్లగొండ జిల్లా డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శేఖర్ రెడ్డి నర్సరీలలో మొక్కల పెంపకం పై కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, వన సేవకులకు అవగాహన కల్పించారు, నర్సరీల నిర్వహణ ,7 కేటగిరీల్లో మొక్కల పెంపకం,ప్రతి మొక్క రికార్డులు నమోదు చేయాలని,నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టాలని, మొక్కలు తక్కువగా ఉంటేమళ్లీ పెంచాలని, నర్సరీల నిర్వహణ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు,జూన్ వరకు మొక్కలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని పర్యవేక్షణ అధికారులకు సూచించారు, నర్సరీలలో ప్రజలకు ఉపయోగపడే జామ, ఉసిరి, కరివేపాకు లాంటి మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు,నర్సరీల పర్యవేక్షణ అధికారులపై డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు, నవంబర్ నెలలోనే మండలంలో ప్రతి గ్రామాలకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశారు, కానీ అది మర్చిపోయిన అధికారులు జిల్లా అధికారుల ఆదేశాలు పక్కన పెట్టడంతో కిందిస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వకపోవడంతో ఏ మొక్కలు పెంచాలో తెలవక నర్సరీలలో పనికిరాని మొక్కలను పెంచారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు, అలాగే పెండింగ్లో ఉన్న నర్సరీ విలువలను వెంటనే చెల్లించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎంపీడీవో మునయ్య, ఎంపీ ఓ రవికుమార్, ఇంచార్జ్ ఏపీఎం వివేక్, ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు



# కిశోర బాలికల ఆరోగ్యంపై అవగాహన..

**దేవరకొండ, ఫిబ్రవరి 21(జనం సాక్షి)**
ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రంలో భాగంగా గుడ్ యూనివర్స్ ఎన్జిఓ సహకారంతో దేవరకొండ బాలికల ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, మరియు ఆహార నియమాల గురించి, కిశోర బాలికల రుతుక్రమ సమయంలో పాటించవలసిన జాగ్రత్తల గురించి ప్రాక్టికల్ గా వివరించడం జరిగింది, ఇందులో భాగంగాస్థానిక ఏ ఎస్ పి మౌనిక ఐ పి ఎస్ మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఆడపిల్లలను చదివించి వారిని సామాజికంగా, ఆర్థికంగా, ఎదగాలని, అప్పుడే పిల్లలకు రక్షణ మరియు ఉన్నత స్థానాలు అధిరోహిస్తారని తెలిపారు. బాల్యవివాహాలు వల్ల కలిగే అనర్థాలను పిల్లలతో పాటు తల్లితండ్రులకు వివరించారు. కిశోర బాలికలు రుతుక్రమం సమయంలో పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే అంగన్వాడీ కార్యకర్తల సహకారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏ ఎస్ పి మౌనిక పాల్గొని గర్ల్స్ కు అవేర్నెస్ కల్పించారు. మరియు శానిటరీ నాప్కిన్స్ , పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో దేవరకొండ సిడిపిఓ చంద్రకళ , ఏ సి డి పి ఓ లు అనురాధ, ఖతీ జాబేగం, ఎంఈఓ మాతృ నాయక్, గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం బేరి రేబాక, మరియు ఎన్ జి ఓ నిలోఫర్, జిల్లా మహిళా సాధికారత సభ్యులు రేబిక ,శ్రీదేవి, భాగ్యరాణి, ఐసీడీఎస్ సుపర్వైజర్స్,స్కూల్ టీచర్స్, మరియు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.











# న్యాయవాదులపై ఆంక్షలు తగవు



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం న్యాయవాదులపై పలు ఆంక్షలు విధిస్తూ న్యాయవాదుల చట్టానికి పలు సవరణలు చేస్తూ రూపొందిచ తలపెట్టిన బిల్లును బేషరతుగా ఉపసంహరించుకోవాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కేంద్ర న్యాయవాదుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం స్థానిక న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాద రంగంలోనికి ప్రజాప్రతినిధులను పంపిస్తూ, న్యాయవాదులపై పలు ఆంక్షలు విధిస్తూ రూపొందిస్తున్న బిల్లును దేశవ్యాప్తంగా లక్షలాది మంది న్యాయవాదులు వ్యతిరేకిస్తున్నారన్నారు. బార్ కౌన్సిల్ కార్యవర్గంలో ఇద్దరు ప్రజాప్రతినిధులు ఉండేలా చట్ట సవరణలు రూపొందించబోతున్నారని, రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేయటం వల్ల బార్ కౌన్సిల్ రాజకీయం కానున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన బార్ కౌన్సిల్ వ్యవహారాలలో రాజకీయ జోక్యం తోడవడం వల్ల ఆ వ్యవస్థ భ్రష్టు పట్టి రాజకీయ ఒత్తిళ్లకు గురికావడం ముఖ్యంగా అధికార పార్టీ కనుసన్నల్లో పనిచేయవలసిన దుస్థితి ఏర్పడనున్నదని ఇది న్యాయవ్యవస్థలో తీవ్ర పరిణామమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోనట్లయితే దేశవ్యాప్తంగా న్యాయవాదులు తమ హక్కుల పరిరక్షణ కొరకు ఉద్యమించక తప్పదని వారు హెచ్చరించారు. అంతకుముందు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లకు అందజేశారు. శనివారం కూడా న్యాయవాదుల విధుల బహిష్కరణ కొనసాగునున్నట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, మీసాల అంజయ్య, దూళిపాల శ్రీనివాసరావు, కమతం నాగార్జున, గొట్టే ప్రశాంత్, రమణారెడ్డి, వట్టికూటి అంజయ్య, వెంకటరెడ్డి, పాలేటి శ్రీనివాసరావు, నాగేందర్ నాయక్, పసుపులేటి వీరు, నాగపాష, చక్రాల వెంకటేశ్వర్లు, శంకర్ నాయక్, శ్రీను నాయక్, సైదా హుస్సేన్, మద్దుల నాగేశ్వరరావు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఎటుతేలని మర్రిగూడ మండలం

# మహిళా సమైక్య అధ్యక్షురాలు సమస్య?

**జిల్లా అధికారుల అలసత్వానికి కారణం ఏమిటి?**

**రెండు నెలల నుండి ఆగిన జీతాలు?**

**ఈ సమస్య పరిష్కరించే అధికారి మౌనం వెనుక కారణం ఏమిటి?**



**మర్రిగూడ, ఫిబ్రవరి 21,(జనంసాక్షి) :** ఎటు తేలని మర్రిగూడ మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సమస్య?, ఓ ఏపీఎం కక్షపూరితంగా రాజకీయ పలుకుబడితో నిబంధనలు ఉల్లంఘించి కొత్త బైలాను పక్కనపెట్టి పాత కమిటీని రద్దుచేసి కొత్త అధ్యక్షురాలను ప్రకటించాడు, దీనిని సవాల్ చేస్తూ పాత అధ్యక్షురాలు జిల్లా అధికారికి ఫిర్యాదు చేయగా ఏపీఎం పై విచారణకు ఆదేశించి ఆరు నెలలు విచారణ జరిపిన తర్వాత కొత్తగా ఎన్నుకున్న కమిటీ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి గల చెక్ పవర్ ను రద్దు చేస్తూ జిల్లా అధికారి ఉత్తర్వులు ఇచ్చారు, నీతో పాటు పాత కమిటీని కొనసాగిం చాలని మండల కార్యాలానికి ఉత్తర్వులు జారీ చేశారు, అలాగే నిబంధనలు ఉల్లంఘించిన ఏపీఎంను జిల్లా కార్యాలయానికి అటాచ్ చేశారు, కానీ ఇప్పటివరకు పాత కమిటీకి చెక్ పవర్ ఇవ్వలేదు, కారణంగా మండల మహిళ సమైక్య లో పనిచేసే అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్,అటెండర్ జీతాలు రెండు నెలల నుంచి నిలిచిపోయాయి, ఈ సమస్య పరిష్కరించే అధికారి మౌన వెనుక రాజకీయ కోణం దాగుందని మండల వ్యాప్తంగా ఆరోపణలు వస్తున్నాయి, తక్షణమే సమస్యను పరిష్కరించి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



### వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలు

# చేసే వరకు పోరాడుదాం

### ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం ఉపేందర్

రామన్నపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం,స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం ఉపేందర్ పేర్కొన్నారు. ఎన్ పి ఆర్ డి 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంతో పాటు వెల్లంకి గ్రామంలో శుక్రవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ జాలి, దయ, కరుణ మాకొద్దు, మా హక్కులు మాకు కావాలి అంటూ దేశ వ్యాప్తంగా వికలాంగులను ఐక్యం చేయడానికి కలకత్తా పట్టణంలో 2010 ఫిబ్రవరి 21-22 తేదీల్లో ఎన్ పి ఆర్ డి ఏర్పడిందని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరాటాలు చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ వేదికగా వికలాంగుల సమస్యలను చర్చించి అనేక సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేసిందని అన్నారు. 2016 ఆర్ పి డి చట్టం సాధన, అంత్యోదయ రేషన్ కార్డ్స్,రైల్వేలో సౌకర్యాలు, సామూహిక ప్రాంతాలు అవరోధ రహితంగా మార్చడం, నేషనల్ ఇన్స్టిట్యూట్ విలీనానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయాలు సాధించిందని అన్నారు. మహిళా వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు చేసిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతున్నాయని అన్నారు. పెన్షన్ పెంపుతో పాటు స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని బడ్జెట్ ను సవరించి 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ప్రైవేట్ పరిశ్రమలలో వికలాంగులకు 5శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ మండల నాయకులు పున్న శ్రీధర్, నోముల రవి వర్మ, శివ, ఉదయ్, బీరప్ప, మల్లమ్మ, కూనూరు వెంకటేశం, కే శీను, నరసింహ, వెల్లంకి గ్రామ నాయకులు తాటిపాముల జంగయ్య, ఆవనగంటి నాగేష్, గూని నరసింహ, జెల్లా ఉపేందర్, జెల్లా శ్రీరాములు, మూడ నరసమ్మ, మూడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఎస్సై కస్తాల గోపికృష్ణ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల (కేజీబీవీ) పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దంటే బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, మొబైల్ కొచ్చే ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ లను అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని తెలిపారు సైబర్ మోసాలపై లేదా సైకో మోసాలకు గురి అయితే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగంగా వాహనాలు నడపవద్దని,వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయ వద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ డిపి లుగా పెట్టుకోవద్దని సూచించారు యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఆర్ సి, డ్రైవింగ్ లైసెన్స్, లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారిచే చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ఎస్ ఓ మణెమ్మ, హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, కళాబృందం ఇంచార్జీ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి మహిళా ముఖ్యమంత్రి కావడం అభినందనీయం

### రేఖా గుప్తాకు ఆర్య వైశ్య సంఘం నాయకుల అభినందనలు

### కులదేవత కన్యక పరమేశ్వరి దేవికి పాలాభిషేకం



**కోదాడ, జనం సాక్షి:** దేశ రాజధాని ఢిల్లీకి ఆర్యవైశ్య కులానికి చెందిన మహిళ రేఖా గుప్తా ముఖ్యమంత్రి కావడం నిజంగా అభినందనీయమని, కోదాడ పట్టణ ఆర్య వైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ పీఠానికి మహిళ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా కోదాడ పట్టణంలో వంగవీటి శ్రీనివాసరావు, ఓరుగంటి పురుషోత్తం, జల్లా జనార్ధన్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల కులదేవత కన్యకా పరమేశ్వరి వాసవిదేవి అమ్మవారి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ...మహిళలకు సమచిత స్థానం కల్పించడంలో బిజెపి పార్టీ ముందుంటుందన్నారు. గత కొంత కాలంగా ఢిల్లీ అవినీతి రాజకీయాలతో అభివృద్ధి లేక కుంటూ పడిందని దేశ రాజధాని అభివృద్ధి నోచుకోకపోతే ప్రపంచవ్యాప్తంగా ఆ ప్రభావం పడుతుం దని, ఢిల్లీ ప్రజలు మేల్కొని బిజెపి పార్టీకి ఓటు వేసి అభివృద్ధి చేసే బిజెపికి అవకాశం కల్పించారని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా బిజెపి విజయకేతనం ఎగరవేయబోతుందని, త్వరలో జరిగే స్థానిక సంస్థలతోపాటు భవిష్యత్తులో జరిగే సార్వత్రిక ఎన్నికలలో కూడా బిజెపి పార్టీ సత్తా ఏంటో చాటుతామన్నారు. త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో కూడా కోదాడ పట్టణంలో పలు వార్డులలో ఆర్యవైశ్య సంఘం సభ్యులకు అవకాశం కల్పించాలని తప్పనిసరిగా గెలిపించి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి నాగేశ్వరరావు సతీష్ సుధాకర్ కుక్కడపు బాబు, చల్లా శేఖర్, చల్లా వెంకటేశ్వర్లు, వెంపటి రంగారావు, ఓరుగంటి కిట్టు, రవి ,హనుమంతరావు, వినాయకరావు, అప్పారావు, ఈశ్వరరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలి

## తహసిల్దార్ లాలూ నాయక్

### మండల అధికారులతో సమీక్ష సమావేశం



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 21 (జనం సాక్షి) :** గ్రామాల్లోని సమస్యలను ప్రణాళిక బద్దంగా పరిష్కరించేందుకు సంబంధిత మండల అధికారులు కృషీ చేయాలని ఇంచార్జి తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలలో ముందస్తుగా త్రాగునీటి సమస్యను గుర్తించి ప్రణాళిక ప్రకారం సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా ఎస్సారెస్పీ, ఎన్ఎస్పి కాలువల ద్వారా రభి పంటలకు చివరి భూముల వరకు నీటిని అందించేందుకు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ నిర్వహించాలని విద్యుత్తు సరఫరాలో లోవోల్టేజ్ సమస్య ఉంటే దానిని గుర్తించి తగిన చర్యలు తీసుకునేందుకు విద్యుత్ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. లోవోల్టేజ్ ఉన్నచోట మరో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయాలన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల తనిఖీ పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వం అడిగిన వెంటనే సబ్మిట్ చేయడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు మిషన్ భగీరథ శుద్ధ జలాల సరఫరాలో ఎక్కడ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత ఇంట్రా, గ్రేడ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు, ఎస్సై కస్తాల గోపికృష్ణ, విద్యుత్తు ఏఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, ఆఫీస్ సబార్డినేటర్ సుజాత, ఏపిఎం అజయ్ నాయక్, ఏపివో రవి, తదితరులు పాల్గొన్నారు...